

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,10 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## యూరియా బ్లాక్ మార్కెట్‌పై

# అన్నదాత పోరు విజయవంతం







- పెద్ద ఎత్తున రోడ్డెక్కి నినదించిన రైతులు, వైయస్సార్ పార్టీ శ్రేణులు
- ఆర్డీవోకు వినతి

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాకినాడలో అన్నదాతకు అండగా ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై నిరసన కార్యక్రమం మంగళవారం పెద్దఎత్తున నిర్వహించారు. యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి ఆర్డీవో మల్లిబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి వంగా గీత మాట్లాడుతూ యూరియా సమస్యను పరిష్కారించాలని, బ్లాక్ మార్కెట్‌లో ఎరువుల అమ్మకం నియంత్రించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంటలకు ఉచిత బీమా పథకం పునరుద్ధరించాలని, వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీలు అందించాలని డిమాండ్ చేశారు..

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రైతు సమస్యలపైప్రభుత్వం స్పందించాలని, రైతులు రకరకాల సమస్యలతో బాధపడుతున్నారని, వాటిపై ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీఇచ్చిన రాష్ట్ర పిలుపులో భాగంగా అన్నదాతపోరును కాకినాడ లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీధర్నా మంగళవారం నిర్వహించారు. ఈ ధర్నాకు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన వైసీపీ శ్రేణులుఅధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో కార్యాలయం ఎదుటరోడ్లన్నీనిర్మానుష్యమయ్యాయి. రాష్ట్రంలో రైతుల కోసం, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లపంటల ధరలు, సేల్స్‌పై ప్రభావంపడి రైతులకు తగిన మద్దతు లభించక. పంటల ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడడం జరుగుతోందన్నారు. బియ్యం విషయంలో రైతులు సరైనధర పొందలేక పోతున్నారని మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన

- తరువాయి 2లో..

## నిడదవోలు సమగ్రాభివృద్ధే

# ధ్యేయం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- 15 నెలల కాలంలో దాదాపు రూ.300 కోట్లతో నిడదవోలు అభివృద్ధికి చర్యలు
- ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీల ద్వారా 344 మందికి రూ.2.44 కోట్ల ఆర్థికసాయం



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** నిడదవోలు సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి దుర్గేష్ నిడదవోలు అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.నిడదవోలు శాసనసభ సభ్యుడిగా ఏడాది కాలంలో దాదాపు రూ.300 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,మరో రూ.180కోట్ల పనులు జరుగుతున్నాయని స్పష్టంచేశారు. ఏడాది కాలంలో నిడదవోలు పట్టణంలో రూ.105.80 కోట్ల నిధులతోప్రజానీకానికి ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ

- తరువాయి 2లో..

## జిజిహెచ్‌లో ఎన్ఐసీయూ ఏర్పాటు చర్యలు వేగవంతం చెయ్యాలి

- శుభ్రత, భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి - కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నవజాత శిశువుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ) ఏర్పాటు చేయాలని జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిజిహెచ్ అధికారులతో సమావేశమై కొత్త విభాగాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం పరిరక్షణ వంటి అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిజిహెచ్ లేఅవుట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ఆర్చ్ నిర్మించాలన్నారు. ఆసుపత్రికి ఒకటి లేదా రెండు మాత్రమే ప్రవేశ, నిష్క్రమణ

- తరువాయి 2లో..

## ఘనంగా దేవస్థానాల పాలక మండలి

# ప్రమాణ స్వీకారోత్సవం

- పాలకమండలిచే ప్రమాణ స్వీకారం చేయించిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరంలో రెండు అత్యంత ప్రాచీన దేవాలయాలకు చెందిన పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కాకినాడ సంత చెరువు వద్ద ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం, దేవాలయ వీధిలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంల పాలక మండలిచే శాసనసభ్యులు వనమాడి కొండబాబు అత్యంత ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కనకదుర్గమ్మ ఆలయ దేవస్థానమునకు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోటసుధీర్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారంచేశారు.సభ్యులుగా సొల్లేటి వెంకట నాగలక్ష్మి, మల్లాడి వీరబాబు,

- తరువాయి 2లో..

# గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోతే సహించేది లేదు



-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

-దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** గ్రామంలో పారిశుధ్యం పనులు చేపట్టకపోతే సహించేది లేదని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని లాగరాయి, కింద్ర, కిర్రాబు గ్రామాలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పర్యటించారు.ప్రజలకు కాళ్లు చేతులు వాపులు కీళ్ల నొప్పులు వ్యాధుల బారిన పడి మంచాన్ని పడి ఉండడంతో

- తరువాయి 2లో..

# మహిళను మోసం చేసిన వెటర్నరీ ఎహెచ్ఓను శిక్షించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మహిళను పెళ్లి చేసుకొని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న రంపచోడవరం సచివాలయం వెటర్నరీ ఎహెచ్ఓ ను తక్షణమే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి గోమదుర్గ డిమాండ్ చేశారు. రంపచోడవరం సచివాలయంలో గత నాలుగు సంవత్సరాలు నుండి వెటర్నరీ ఎహెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న కొవ్వాసి దుర్గాప్రసాద్ రంపచోడవరం రెడ్డిపేట కాలనీకి చెందిన దేవి అనే మహిళను వెంటపడి ప్రేమించానని నమ్మబలికి తనతో శారీరక సంబంధం కొనసాగించి, కొన్నాళ్ల తర్వాత ఆమెను గుళ్లో పెళ్లి చేసుకొని ఇప్పుడు నీకు నాకు సంబ oధం లేదని ఆమెపై దాడి చేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని దుర్గ ఆరోపించారు. దుర్గాప్రసాద్ అనే వ్యక్తి విధులు సరిగా నిర్వహించకుండా మహిళలకు మాయమాటలు చెప్పి లొంగదీసుకునే పనిలో ఉన్నాడని, ఇలాంటి వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో ఉద్యోగాలు చేస్తున్న చాలామంది వ్యక్తులు వారి హోదాను ఎరగా చూపి మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలు పోలీస్ స్టేషన్, అధికారులు చుట్టూ తిరిగినా మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదని ఆమె ధ్వజమెత్తారు. అక్రమ సంబంధాల వలన ఎంతో మంది మహిళలు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని, మహిళకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసిన వెంటనే ఉద్యోగస్తులుగా ఉన్నవారిని 24 గంటల్లోపు విధులు నుంచి బహిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఐటీడీఏలో ఉద్యోగస్తుల వలన వేధింపులకు గురవుతున్న మహిళలకు న్యాయం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడి కు ఎహెచ్ఓ దుర్గాప్రసాద్ పై బాధిత మహిళతో కలిసి ఫిర్యాదు చేసి తక్షణమే దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.2,00,000లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం వాస్తవ్యులు చింతల అప్పలనాయుడు రూ.2,00,000లు విరాళంగా దేవస్థానం వారికి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో మురళీకృష్ణ, ధనలక్ష్మి, రామక్రిష్ణ మరియు మాధురి పేరు మీదుగా అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

# నిడదవోలు సమగ్రాభివృద్ధే ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

సాధారణ నిధుల నుండి రూ.15.75 కోట్లతో 240 అభివృద్ధి పనులు ప్రారంభించగా రూ.8.12 కోట్లతో ఇప్పటికే 187 పనులు పూర్తిచేశామని స్పష్టం చేశారు. 15వ ఆర్థికసంఘం ద్వారా రూ.4.50 కోట్లు విడుదల య్యాయని తద్వారా వ్యర్థాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, డ్రెయిన్స్ శుభ్రత పనులు జరుగుతున్నాయన్నారు. అంతేగాక స్థానికంగా ఉన్న 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే ఆధునీకీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. రహదారులు అభివృద్ధికి చిహ్నాలు అని విశ్వసించి నియోజకవర్గంలో రూ.52.09 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మత్తులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇవి గాక రూ.24.27 కోట్లతో మొత్తం 34.93 కి.మీల పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు..

అందులో భాగంగా రూ.10.82 కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 20.19 కి.మీలు, ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్ల ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ పీ) ద్వారా రూ.9.28 కోట్లతో 8.12 కి.మీలు, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్ వై) ద్వారా రూ.4.17 కోట్లతో 6.62 కి.మీల రహదారులు పూర్తి చేశామని పేర్కొన్నారు. నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించామని, 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనుల పూర్తికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్వోబీకి రూ.95 కోట్లు మంజూరు కాగా అందులో రూ.40 కోట్లతో 60 శాతం పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు త్వరిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు.నిడదవోలులోని స్థానిక వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వికాస జేకేసీ సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా దాదాపు 42 కంపెనీలు హాజరయ్యాయని, ఇందులో 2386 మంది యువత రిజిస్ట్రేషన్లు చేసుకోగా అర్హులైన 1038 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించామని అన్నారు. అంతేగాక 632 మంది యువతకు ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్ ద్వారా శిక్షణ కల్పించామని, స్కిల్ హబ్ ద్వారా 339 మందికి శిక్షణ అందిస్తే 229 మంది ఇంటర్వ్యూలకు హాజరై 128 మంది యువతకు ఉద్యోగాలు లభించా యన్నారు. అంతేగాక నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న 344 మంది బాధిత లబ్ధిదారులకు రూ. 2.84 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందించామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

# గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోతే సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి

పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ రావడం జరిగింది. లాగరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కింద్ర గ్రామంలోని ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఈ ప్రాంతంలో ఏ ఏ వ్యాధులతో బాధపడుతున్నది ఆ గ్రామానికి చెందిన ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. కాళ్లు చేతులు వాపులు, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులు నిర్ధారించే విధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారు కాకినాడ జిల్లా కలెక్టర్ వారితో ఆసుపత్రిలో వ్యాధులు నిర్ధారించే విధంగా తగు చర్యలు చేపట్టే విధంగా మాట్లాడడం జరిగింది. ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిలో దోమలు నివారించే విధంగా దోమల పిచికారి చేయించినప్పుడు ఇంటి లోపల కూడా మలేరియా స్ప్రేయింగ్ చేయించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలానే అవసరమైన చోట్ల దోమ తెరలు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం లాగరాయు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది గర్భిణీ స్త్రీలకు ఇక్కడ వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నది ఆయన ఆరా తీశారు. గర్భిణీ స్త్రీల పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి డెలివర్లు ప్రశాంతంగా నిర్వహించే విధంగా అందరు కృషి చేయాలని ఆయన అన్నారు. సుమారు 7000 ఎకరాలకు కింద్ర ఆనకట్టు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జీవో నెంబర్ 3 తిరిగి పునరుదించాలని గిరిజనులు జిల్లా కలెక్టర్ వారికి దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఏజెన్సీలో పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు బాగా స్వాములు కావాలని ఆయన అన్నారు. అదేవిధంగా కింద్ర గ్రామంలో మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ పరిశీలించి ఏ విధంగా విద్యార్థులకు విద్య బోధించుచున్నది ఎప్పటికప్పుడు లెసన్ ప్లాన్ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలన్నారు. అలానే ఈ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కలెక్టర్ వెంట రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ , గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, డి ఎం అండ్ హెచ్ ఓ విశ్వేశ్వర నాయుడు, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ డేవిడ్, డాక్టర్ శిరీష, తాహసిల్దార్ ఏ. వి.సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, డి ఎం ఓ జ్ఞాన శ్రీ, ఆయా పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు విజయవంతం

మొదటిపేజీ తరువాయి

చెందుతున్నారన్నారు. రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో పంటలకు అవసరమైన యూరియా ఎరువులు చాలా కొరతగా ఉన్నాయని తక్షణమే వాటిని రైతులకు అందించాలని కోరుతూ వైసీపీ శ్రేణులు ధర్నా చేపట్టాయి.

అనంతరం ధర్నా చేస్తున్న వారి దగ్గరికి కాకినాడ ఆర్డీఓ ఎస్ మల్లిబాబు వెళ్లి వినతిపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, బెజవాడ సత్యనారాయణ, పితాని శ్రీనివాసరావు, జమ్ములమడుగు నాగమణి, అల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో ఎన్ఐసీయూ ఏర్పాటు చర్యలు వేగవంతం చెయ్యాలి

మొదటిపేజీ తరువాయి

మార్గాలుఉండేలాచర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన మార్గాలను బారికేడ్లు వేసి మూసివేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఎల్లప్పుడూ శుభ్రతకొనసాగేలా ప్రత్యేకశ్రద్ధ వహించాల న్నారు. దొంగతనాలు అరికట్టడానికి ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు. భద్రతా సిబ్బంది లోనికి వచ్చే వారి, బయటకు వెళ్లే వారి వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

భద్రతా సంస్థలు ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తించేలా పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసి ఖాళీ స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవుట్ పేషెంట్ సేవలు సమయానికి ప్రారంభమయ్యేలా టోకెన్ కౌంటర్లు పెంచాలన్నారు. న్యూరో సర్జరీ విభాగానికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నందున తాత్కాలికంగా సాంకేతిక నిపుణులను నియమించి, ఆ మేరకు సేవలు అందుబాటులోకి తీసుకుని రావాలని తెలియ చేశారు.సిఎస్ఆర్ నిధులతో ఎన్ఐసీయూ పరికరాలను అందిస్తామని, ఆసుపత్రి తరపున మానవ వనరులు సమకూర్చి త్వరలో ఎన్ఐసీయూ సేవలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అలాగే మృతదేహాలను తరలించడానికి మహా ప్రస్థానం వాహనాలతో పాటు ప్రైవేటు వాహనాలను కూడా ఎంపానెల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ బి. సౌభాగ్య లక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ రెడ్డి, జిజిహెచ్ ఆర్ ఎం డాక్టర్ ఆర్ వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవస్థానాల పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం

మొదటిపేజీ తరువాయి

సత్యంశెట్టి రాజేష్, నేరేళ్ల పల్లవి, ఆకెళ్ళ ప్రసాద్, ఓలేటి తులసి ముత్యాల ప్రకాష్, పట్నాల వీర రాఘవ, వంక మాలతిలు ఈ కార్యక్రమం ప్రమాణ స్వీకారం చేశారు.దేవాలయం వీధిలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండల చైర్మన్‌గా పల్ల నారాయణ బాబు (సురేష్), పాలక మండల్ సభ్యులుగా కాకి శ్రీనివాసరావు, భమిడిపాటి శ్రీకృష్ణ, కాంతిలాల్ చౌదరి, కోడూరు కుమారస్వామి, బుంగా చిన్ననూ కాలమ్మ,లవుడు సత్యవేణి, అరుగుల దేవి ప్రసన్న, ఎన్విఎస్ఎస్ శైలజలు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఆధ్యాత్మిక శోభ విరజిల్లాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయం దేవస్థానం కమిటీ దేవుని దర్శనం సజావుగా జరిపించాలని కోరారు. ఇది ఒక బాధ్యతగా భావించాలని మండలి సభ్యులను కోరారు.

ఈ కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తుమ్మల బాబు, మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, బచ్చు శేఖర్, తలాటం సత్య, ఆకుల వెంకటరమణ, చింతలపూడి రవి, గదుల సాయిబాబా, బంగారు సత్యనారాయణ, పొంగా బుజ్జి, రెడ్డనం సత్తిబాబు, అమలకంటి బలరాం, దంగేటి సతీష్, పందిరి చంద్రశేఖర్, కార్యనిర్వహణాధికారి ఆర్.రాజేశ్వరరావు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'పోలవరం' నిర్వాసితులకు భూమి గుర్తించాలి

– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** చింతూరు డివిజన్ పరిధిలోని పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు రంపచోడవరం డివిజన్ పరిధిలో నాలుగు వేల ఎకరాల భూమిని గుర్తించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తహసిల్దార్లను ఆదేశించారు. రంపచోడవరం పిఎంఆర్సి వద్ద జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పోలవరం ప్రాజెక్టు చింతూరు డివిజన్ పరిధిలోని ముంపు బాధితులకు ల్యాండ్ టు ల్యాండ్, ఆర్ అండ్ ఆర్ కాలనీలు ఏర్పాటు చేసే విధంగా తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన చింతూరు డివిజన్ పరిధిలోని ముంపు బాధితులకు రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలాలలో సుమారు నాలుగు వేల ఎకరాల భూమి ముంపు బాధితుల కోసం ప్రభుత్వ భూమి, గిరిజనేతరుల భూమి, గిరిజనులకు సంబంధించిన భూములు గుర్తించాలని ఆయన అన్నారు. భూములు గుర్తించే ప్రక్రియ 15 రోజులలో పూర్తిచేయాలన్నారు. రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలాలలో ప్రస్తుతం ఎన్ని ఎకరాల భూమిని గుర్తించింది ఆయన ఆరా తీశారు.

గిరిజన భూములు, గిరిజనేతరుల భూములు కొనుగోలుకు ఎటువంటి ఎల్ టి ఆర్ పి కేసులు, భూ తగాదాలు లేని భూములను గుర్తించాలని ఆయన అన్నారు. గుర్తించిన భూములలో ల్యాండ్ టు ల్యాండ్ బాధితులు కోసం ఏర్పాటు చేసే కాలనీలకు దగ్గర్లో భూమిని ఏర్పాటు చేయాలన్నారు. ముంపు బాధితులకు ఏర్పాటు చేసే ఆర్ అండ్ ఆర్ కాలనీలు మెయిన్ రోడ్డు, ఆసుపత్రులు, పాఠశాలలు, సంతలు, మార్కెట్లు బస్సు సౌకర్యం తదితర సౌకర్యాలు ఎంత దూరంలో ఉన్నది ముందుగా ముంపు బాధితులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు వేల ఎకరాలు భూమి గుర్తించిన అనంతరం పోలవరం ముంపు బాధితులకు రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలాల్లో ముందుగా చూపించడం జరుగుతుందని, అదేవిధంగా ముంపు బాధితులు అంగీకారంతో ల్యాండ్ టు ల్యాండ్, ఆర్ అండ్ ఆర్ కాలనీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముంపు బాధితులకు ఏర్పాటు చేసే ప్రతి ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గుర్తించిన నాలుగు వేల ఎకరాలకు జంగిల్ క్లియరెన్స్, భూమి చదును ముందుగా చేయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు సిహెచ్ శ్రీనివాసరావు, యన్.దొర, ఏ వి సత్యనారాయణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అంశంపై వైసీపీ అసత్యాలు ప్రచారాలు

– క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** వైసీపీ అవగాహన లేకుండా యూరియా అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారనికొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు.సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు.నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలుసుకోవడంతో పాటుగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలియజేసారు.కొత్తపేట నియోజకవర్గంలో 4500 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.మొత్తం నియోజక వర్గంలో 180 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వరి పంటకు ఎరువులు విని యోగం పూర్తయిందని తెలిపారు. వైసిపి నాయకులు ఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు.అందుకే క్షేత్రస్థాయిలో పర్యటించి నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని వానపల్లి సొసైటీని సందర్శించడం జరిగిందన్నారు.రూ.265కు యూరియా బస్తా రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పల్లి భీమరావు, గనిశెట్టి వీరేష్, పోలాబత్తుల సుబ్రహ్మణ్యం, మాకే నాగభూషణం, దునబోయిన ఏడుకొండలు, అప్పారి శ్రీను, మెడిది వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిత్య పోలీవేద - 2కె25 టెక్ ఫెస్ట్ పోస్టర్ విడుదల

**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** గండేపల్లి మండలం, సూరంపాలెంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ఇంజనీర్స్ డే సందర్భంగా ఈనెల 15,16 తారీఖులలో "పోలీ వేద – 2కె25" పేరిట టెక్ ఫెస్ట్ నిర్వహించడం జరుగుతుంది అని ఆదిత్య కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్.సతీష్ రెడ్డి తెలియజేసారు.ఈసందర్భంగా డా.సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ టెక్ ఫెస్ట్‌కు సంబంధించిన క్యాంపైనింగ్ పోస్టర్‌ను రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జి.వి. రామచంద్రరావు విడుదల చేసారని తెలియజేస్తూ "వేద"కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేసిన జి.వి.రామచంద్రరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆదిత్య చేస్తున్న కృషిని కొనియాడారు. పోస్టర్ రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా.ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల టెక్నికల్ నైపుణ్యాన్ని మెరుగు పరచడానికి మరియు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి "పోలీ వేద – 2కె25" వేదిక అవుతుంది అని తెలియజేసారు. ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో, సాంకేతికత మరియు సృజనాత్మకత మేళవింపుగా జరిగే ఈ



కార్యక్రమంలో రాష్ట్రం మొత్తం మీద వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ టెక్నికల్ ప్రాజెక్ట్‌తో పోటీ పడతారు అని గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేయడం జరుగుతుంది అని తెలియజేసారు.ఈ సమావేశంలో డీన్ ఏ.వి.మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్, వివిధ విభాగాలకు చెందిన విభాగాధిపతులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఉచిత పరీక్షలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రతినెల 9వ తేదీన పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే ప్రధానమంత్రిసురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా సెప్టెంబర్ 9వ తేదీ మంగళవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు నెలకు సరిపడా అందించడం జరిగింది. ఇందుకు తణుకు రత్నా నర్సింగ్ హోమ్, వైద్యులు డాక్టర్ వల్లూరి అమృత ఎండి గైనకాలజీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెరవలికి విచ్చేసి 35 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగినది అని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం, ఎమ్మెల్ హెచ్పి , ఆశ కార్యకర్తలు మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

### రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా

### పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) నియామకం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) నియమించబడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పదకొండు మంది బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం ఎంపిక చేసింది కాకినాడ జిల్లా నుండి మోహన్ రావు కు అవకాశం రావడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆయన స్వగ్రామం గండేపల్లి మండలం సింగరంపాలెంలో సోమవారం రాత్రి పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో డైరెక్టర్‌గా నియమించినందుకు కృషిచేసిన స్థానిక శాసన సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో కమ్మ కులంలో కూడా అనేకమంది పేదవారు ఉన్నారని వారి సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.తనకు పదవి వచ్చేందుకు సహకరించిన నియోజకవర్గ నాయకులకు, గండేపల్లి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హోరెత్తిన అన్నదాత పోరు

– రైతులు పడుతున్న కష్టాలపై ఆర్డీవోకు వినతి పత్రం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రైతులకు యూరియా అందకుండా కూటమి ప్రభుత్వం దళారులతో చేతులు కలిపి సుమారు 200 నుంచి 300 కోట్ల స్కామ్ చేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, కార్యకర్తలు, నాయకులు పోటెత్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబి,పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు,జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్,మాజీ ఎంపీ చింతా అనురాధ,మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు తాటి శివకుమార్ పాల్గొన్నారు.జిల్లాలో యూరియా అలాగే కోకో మరియు అరటి రైతులు పడుతున్న కష్టాలపై కొత్తపేట ఆర్డీవో శ్రీకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడుతూగాఢ నిద్రలో ఉన్నటువంటి వ్యవసాయ శాఖమాత్యులు అచ్చెన్నాయుడు నిద్రలేవాలన్నారు.ఆరు లక్షల అవసరమైతే మేము తొమ్మిది లక్షల టన్నులు తెచ్చామన్న చంద్రబాబు.. తెచ్చిన మొత్తం యూరియా ఎక్కడికి పోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపునుంచి ప్రశ్నించారు. రైతులకు ఎక్కడా యూరియా కొరత లేదని,అందరికీ యూరియా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. స్థానిక ఎమ్మెల్యే బహుశా పొరపాటు పడి ఉంటారని,ఇక్కడ యూరియా అందుబాటులో లేదు మద్యం ఏరులై పారుతుందని జగ్గిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామీజీకి అపూర్వ స్వాగతం





**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ నగరానికి విచ్చేశారు .మఠాధికారి శ్రీ విజయ సింహా ఆచార్ ఆధ్వర్యంలో మధ్య గృహస్తులు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. అద్భుతమైన పూలతో ప్రత్యేక రహదారిని తయారు చేశారు. దానిపై స్వామీజీ వస్తున్నప్పుడు జయజయధ్వానాలతో భక్తులు స్వాగతం పలికారు. రాజమండ్రి మధ్వ సంఘ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవారం స్వామీజీ మరియు శిష్య బృందం పవిత్ర గోదావరి నది స్నానము ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మల్లిక సత్రంలో స్వామీజీకి ఉత్తరాది మఠాధికారి విజయసింహా ఆచార్ దంపతులు పాదపూజలు నిర్వహించగా అనంతరం స్వామీజీకి గృహస్తులు పాదపూజలు చేసి ముద్ర ధారణ స్వీకరించారు. అందరిని స్వామీజీ ఆశీర్వదిస్తూ ఫలా మంత్రాక్షితలను అందజేశారు. అనంతరం ఉత్తరాది మఠ ప్రాంగణంలో సంస్థాన పూజను అత్యంత వైభవంగా స్వామీజీ నిర్వహించి శ్రీ మూలరామ సీత సమేత దిగ్విజయరామ మూర్తులను భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మూల బృందావ నాలైనా శ్రీ సత్య దేశ, శ్రీ సత్య జ్ఞాన తీర్థ స్వామీజీల మూల బృందావనానికి శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజలు చేశారు. అందరూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా యాతగిరి పంచాంగాన్ని స్వామీజీకి అందజేసి వాటిలోని విశేషాలను డాక్టర్ పరశురాం వివరించారు. ఇటీవల భాగ్యనగరంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో శ్రీ సత్య ప్రమోద తీర్థ వెండి కాయిన్ ఆవిష్కరణ విశేషాలను ప్రచురించిన పత్రికలను స్వామీజీకి పరశురాం అందజేశారు.

ఈనెల 15 కాకినాడ దిగ్విజయం చేయవలసిందిగా శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజీకి మధ్వసభ కమిటీ కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, ప్రత్యేక ప్రతినిధి రాచూరి శేషగిరిరావు, పూర్వపు కమిటీ అధ్యక్షులు డాక్టర్ సుసర్ల వెంకటరమణ, సంయుక్త కార్యదర్శి పరశురామ్, యాతగిరి మద్వేష్ ప్రభృతులు స్వాగతం పలికినవారిలో ఉన్నారు. కార్యక్రమంలో న్యాపతి సుబ్బారావు, బారు రమణరావు, కాకులవరపు భరణి, కందాలం నరసింహారావు, కందాళం జయ రామారావు, రావు వేణుగోపాలరావు, పవన్, ఆదిత్య, చట్టి వెంకటరమణ, కిరణ్, కృష్ణద్వయపాయన, జ్ఞాపక రవీంద్ర, యాతగిరి నరసింహ ఆచార్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు





**- నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన అవసరం**
**- క్షేత్ర స్థాయిలో పర్యాటన రైతులతో ముఖాముఖి**
**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** తూర్పుగోదావరి జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు ఇచ్చే నానో యూరియా వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. మంగళవారం దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్యాక్ సొసైటీ, రంగంపేట మండలం రంగంపేట ప్యాక్ సొసైటీలలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో యూరియా వినియోగం, సరఫరా పై పరిశీలన చేయడంతో పాటు రైతులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రాలు, సహకార పరపతి సంఘాలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా మొత్తం 23,129 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందన్నారు. గత సంవత్సరం ఇదే సమయం లో 19 వేల మెట్రిక్ టన్నుల విక్రయాలు మాత్రమే జరగగా, ఈసారి ఇప్పటివరకు 23,129 మెట్రిక్ టన్నులు విక్రయ మయ్యాయని, అదనంగా మరో 2,600 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

- మండలాల వారీ వివరాలు

దేవరపల్లి మండలంలో 2024 ఖరీఫ్ సీజన్‌లో 1,799 మెట్రిక్ టన్నులు సరఫరా కాగా, ప్రస్తుత 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 1,500 మెట్రిక్ టన్నుల విక్రయాలు జరిగాయి. రంగంపేట మండలంలో 2024 ఖరీఫ్ సీజన్‌లో 1,365 మెట్రిక్ టన్నులు సరఫరా కాగా, ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు 930 మెట్రిక్ టన్నుల విక్రయాలు జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో నాట్లు ఆలస్యంగా వేసినందున అక్టోబర్ వరకు యూరియా వినియోగం కొనసాగు తుందని, రైతులకు అవసరానుసారం దశల వారీగా సరఫరా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అక్టోబర్ చివరి వరకు నిరాటంకంగా సరఫరా కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. రైతులు తొందరపడి అదనపు నిల్వలు చేయకుండా, అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఎరువుల సరఫరా సంబంధిత సమస్యలు ఉంటే 8977935611 నంబర్‌కు సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగం పంటల ఉత్పాదకతను పెంచడమే కాకుండా, భూమి సారాన్ని కాపాడుతుందని పేర్కొన్నారు. తక్కువ మోతాదులోనే ఎక్కువ ఫలితాలు ఇచ్చే ఈ నానో యూరియా రైతులకు ఖర్చు తగ్గింపుని కలిగిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులు దీని వినియోగంపై అవగాహన పెంపొందించుకొని, క్రమంగా దీని వైపు మళ్లాలని సూచించారు. అధికారులు గ్రామస్థాయిలో రైతులకు నానో యూరియా ప్రయోజనాలపై చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ, ప్యాక్ సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కిర్రాబు వద్ద చిన్నేరుపై ఆనకట్ట నిర్మించండి

**- జిల్లా కలెక్టర్‌కు గిరిజనులు వినతి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కిర్రాబు వద్ద చిన్నేరుపై ఆనకట్ట నిర్మించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు స్థానిక ఆదివాసీ జెఏసి నాయకులు వంతు బాలకృష్ణ, తాము సూరి బాబు, వజ్రపు అప్పారావు తదితరులు వినతి పత్రం అందజేశారు. మంగళవారంరాజవొమ్మంగి మండలంలోని లాగరాయి పి హెచ్ సి తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు ఈ ప్రాంత సమస్యలు వివరించారు. ఆనకట్టు నిర్మించడం వల్ల 5 పంచాయతీలలో 4000 ఎకరాలు గిరిజన భూములు సాగులోకి వస్తాయని, నీటి సదుపాయం లేక ఈ ప్రాంతంలో పశువులు యాడాదికి 300 వరకు మృతి చెందుతున్నాయని, 10 సంవత్సరాల నుండి అధికారులకు ఆనకట్టు నిర్మించాలని ఎన్ని దరఖాస్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆదివాసినాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని కలెక్టర్‌ను కోరారు.

## హాస్పిటల్‌కి వచ్చిన రోగులకు తక్షణమే వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ దినేష్ కుమార్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే రోగులకు తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వైద్యులను ఆదేశించారు. మంగళ వారం అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు వచ్చిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీసి గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు ఆహారం ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం ఎన్ని జ్వరం కేసులు నమోదైనవి ఆయన ఆరా తీశారు, ఆసుపత్రిలో స్కానింగ్ ఆపరేటర్ ఉన్నది లేనిది ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ వారి వెంట రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, డిఎం & హెచ్ ఓ విశ్వేశ్వర నాయుడు, అడిషనల్ డిఎం & హెచ్ ఓ డాక్టర్ డేవిడ్, డాక్టర్ శిరీష, తహసిల్దార్ ఎన్. దొరయాడి, ఎంపీడీవో రాజా విజయ, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి కృష్ణమోహన్, సిడిపిఓ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 వరకు స్కాలర్‌షిప్‌లకు ధరఖాస్తుల స్వీకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** డిశంబర్ 7న జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్.) పరీక్షకు ఈ నెల 30వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని, డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ తెలిపారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్. www. bseap.gov. in నందు ఆన్‌లైన్ అప్లికేషన్ అందుబాటులో ఉందని, ఆధార్ కార్డ్‌లో ఉన్న వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష వ్రాసేందుకు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు వెబ్‌సైట్ నందు గాని, విద్యాశాఖ కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన సూచించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక భరోసా పొందాలని సూచించారు.

# వైయస్సార్సీపి 'చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం



**చింతూరు, మేజర్ న్యూస్ :** పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎండగ డుతూ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం నియోజవర్గం చింతూరు మండలం లోని ఎర్రంపేట గ్రామంలో మంగళవారం మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలను మోసం చేసిందని, అందుకే వారి తరపున వారి ప్రజలు గొంతుకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు పాలన తీసుకురావడం కోసం జగన్మోహన్ రెడ్డి నూతన సంస్కరణలు తీసుకొస్తే చంద్రబాబు నాయుడు వాటిని ధ్వంసం చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారన్నారు. ఎలక్షన్లలో హామీలను ఇచ్చి గద్దినెక్కిన కూటమి పార్టీ ఈరోజు వాటిలో అమలు చేయడంలో కాకమ్మ కథలు చెబుతున్నార న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయించేందుకు శ్రద్ధ చూపిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల పార్టీ అధ్యక్షులు, వి.ఆర్. పురం మండల పార్టీ అధ్యక్షులు, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షుడు, చింతూరు జడ్పిటిసి ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు ఎంపిటిసిలు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో సూక్ష్మజీవులు వృద్ధి...

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం చేయడం వలన నేలలోని మంచి సూక్ష్మజీవులను వృద్ధి చెంది నేలసారం పెరుగుతు ందని, దానితో ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చునని వ్యవసాయ సహాయ సంచాలకులు దుర్గాలక్ష్మి అన్నారు. సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై క్షేత్రస్థాయి పరిశీలన, వరిపంట పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎడి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో వాతావరణ కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని అరికట్టవచ్చునన్నారు. ప్రకృతి వ్యవ సాయం వల్ల ప్రాణాంతకర వ్యాధులైన క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోస వ్యాధులు , కిడ్నీ సంబంధిత వ్యాధులు నుండి కాపాడుకోవచ్చునన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించవచ్చునని, పంట ఖర్చులు తగ్గించవచ్చునని, పలు పంటల విధానాన్ని అవలంబించడం వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పురుగులు, తెగుళ్ల నివారణకు, జీవ ఉత్ప్రేరకాలు, కషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్స్ వాడాలన్నారు. వీటి వలన పంటకు మేలు చేసే రక్షక పురుగులను పెంచవచ్చునని, తద్వారా పంటలకు హాని చేసే పురుగుల నుండి రక్షణ పొందవచ్చునని వివరించారు. మరి ముఖ్యంగా రైతులందరూ తొలకరికి ముందుగానే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాలను ప్రతిరైతు తమ పొలాల్లో వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఇంచార్జి జె శ్రీదేవి, మండల వ్యవసాయాధికారి మురళీధర్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా వైయస్సార్ సీపీ

**- పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి సూచనల మేరకు పెద్దాపురం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో పెద్దాపురంలో మంగళవారం అన్నదాతకు అండగా, యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్ళి, ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ యూరియా సమస్యను పరిష్కరించాలని, ఎరువుల అమ్మకం నియంత్రించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంటలకు ఉచిత భీమా పథకం పునరుద్ధరించాలని, వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు సబ్సిడిలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో మాజీ మంత్రి తోట నరసింహం, వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, తోట రామ్‌జీ, వైస్‌చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, ఊబా జాన్‌మోజెస్‌లతో పాటు పెద్దాపురం డివిజన్ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** పెద్దలను గౌరవించడం, పూజించడం మన సాంప్రదాయమని భాష్యం పాఠశాలల జోనల్ ఇంచార్జ్ గోవింద రాజులు పేర్కొనారు. గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను సోమవారం సామర్లకోట భాష్యం పాఠశాలల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ పేరెంట్స్ పాదాలు కడిగి పాదాభివ ందనం చేయగా గ్రాండ్ పేరెంట్స్ వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ గోవిందరాజులు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల మంచి నడవడికకు పెద్దలే ముఖ్య కారణమని,పెద్దలు చెప్పిన సూచనలు పాటించాలని,వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొనా న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్.సూర్యా రావు, పి. శిరీష,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లలగుంట మత్స్య సహకార సంఘం నెంబర్ 3-90 ఎన్నికలు ఏకగ్రీవం

**- అధ్యక్షుడిగా బత్తిన రామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం గొల్లలకుంట మత్స్య సహకార సంఘం నెంబర్ 3-90 నూతన పాలకవర్గ ఎన్ని కలు సెప్టెంబర్ 9వ తేదీ మంగళవారం జరిగాయి. సంఘ అధ్యక్షు డిని బత్తిన రామకృష్ణ, కార్యదర్శిగా తలారి పాపారావు, కార్యవర్గ సభ్యులుగా దారా భాస్కరరావు, తలారి చిన్న అప్పారావు, తలారి సత్తిబాబు, ఇజ్జీన ప్రేమా నందం, తలారి రాజు, రేగుళ్ల వెంకట రమణ, రేగుళ్ల వీర వెంకటరమణ అను ఏడుగురు సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. వీరి పదవి కాలం ఐదు సంవత్సరాలు అనగా 2030 వరకు పనిచేస్తారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సిహెచ్ ఉమామహేశ్వరరావు ఎక్షిఓ తుని పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో రాబోయే ఐదు సంవత్సరాలు మా మత్స్య సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుంటామని అన్నారు. ఎన్నికల్లో మత్స్యకార సహకార సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమల రాజు మురళి రాజు, కలిదిండి రాజశేఖర్, కులుకులూరి కృష్ణంరాజు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో పారదర్శకతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఇంటింటికి రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ**
**- ఎటపాక మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత**
**- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ చేతుల మీదుగా**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** చౌక బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ఏజెన్సీ ప్రాంతంలో ప్రారంభమైంది. ఈ మేరకు ఎటపాక మండల కేంద్రంలో మంగళవారం స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టింది. ఈ సందర్భంగా నాయకులు ముప్పా శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను వినియోగించి స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని, కార్డు ద్వారా రేషన్ తీసుకున్న వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఇలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు ముప్పా శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక వీఆర్వో రామ్మూర్తి, దాడి ప్రవీణ్, దాడి రమేష్, దాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



పట్టుకున్న బియ్యంతో ఎం.ఎస్.వో, వి.ఆర్.వో లు



రేషన్ బియ్యం దొంగ తాతారావు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** అక్రమంగా దాచివుంచిన రేషన్ బియ్యం 21 బ్యాగుల్లో 750 కేజీలను అధికారులు సీజ్ చేశారు. తుని నియోజకవర్గం తొండంగి మండల పరిధిలో గల కొమనాపల్లి గ్రామంలో నక్క తాతారావు అనే అతను రేషన్ బియ్యం దొంగ వ్యాపారం చేస్తున్నాడు. ఒక ఇంటిలో 21 బ్యాగుల్లో 750 కేజీల రేషన్ బియ్యం తరలించడానికి సిద్ధంగా ఉంచాడనే సమాచారంతో మండల ఎంఎస్‌వో, విఆర్‌వో లు ఆ ఇంటిపై దాడి చేసి రేషన్ బియ్యం నిల్వలను గుర్తించారు. ఎటువంటి బిల్లులు లేకపోవడం, ఎఫ్ఆర్‌కె కెనాల్స్ బియ్యంలో ఉండడాన్ని గుర్తించి బియ్యాన్ని సీజ్ చేశారు. 6ఎ కేసు నమోదు చేశారు.

# ఎరువులు గురించి ఎటువంటి ఆందోళన వద్దు





**– జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ఎరువులు గురించి ఎటువంటి అధైర్య పడవద్దని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఎరువులు ఏర్పాటు చేసే కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గిరిజన రైతుకు ఎరువులు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతు ందన్నారు. రైతులకు ఎరువులు కొరత లేకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి రైతుకు ఎరువులు అందించే విధంగా విడతల వారీగా ఎరువులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గిరిజన రైతుకు సరిపడ ఎరువులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు ద్వారా యూరియా ఏర్పాటు చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. 2000 రూపాయలు ఖరీదైన యూరియా గిరిజన రైతులకు ఆర్థిక లబ్ధి అందేందుకు 267 రూపాయలకు సబ్సిడీ ద్వారా ఎరువులు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలం ద్వారా 193 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు రైతులకు సరఫరా చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నెల్లిపూడి గ్రామంలో సుమారు 3,500 ఎకరాల భూమి ముకాస భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు ఎరువులు, విత్తనాలు అందజేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి కింటుకూరి లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్.సీ.పీ. ఆధ్వర్యంలో అన్నదాత పోరు ర్యాలీ




**చింతూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చింతూరు మండల కేంద్రంలోని వైయస్సార్సీపి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత పోరు ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం చింతూరు మండలం, చింతూరులో చంద్రబాబు కూటమి ప్రభుత్వం రైతన్నకు చేసిన మోసాలు మరియు రాష్ట్రంలో యూరియా కొరత ఎరువుల కోసం రైతులు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్ర నిద్రపోతోంది అని, ఈ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి వైస్సార్సీపీ ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఏ ఏపీఓ కి ఎమ్మెల్సీ ఆనంత బాబు, మాజీ ఎమ్మెల్యే రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు, కూనవరం, వి.ఆర్. పురం, ఎటపాక, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసీ లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జిల్లా బీసీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డు మెంబర్లు, జిల్లా అధికార ప్రతినిధి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంఈఓ-2గా సత్యనారాయణ



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం మండలం రెండవ విద్యాశాఖ అధికారిగా అడబాల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈయన అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనిచేస్తూ ఇక్కడ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధికి తోటి ఎంఈఓ పి.వి.ప్రసాదరావు కలిసి పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, యుటిఎఫ్, ఎస్టియు సంఘాల నాయకులు అభినందించారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు






**కాకినాడ మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో మానవతా విలువలు లోపించటం వలన వివిధ రకాల అవాంఛిత సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. నిబద్ధత, మంచి చెడు ఆలోచించేతత్త్వం, కోల్పోవటం వలన యువత తమ నిర్దేశ లక్ష్యాలను సాధించలేక పోతున్నారని అన్నారు. అలాంటి ఆ రోజుల్లో సత్యసాయి సేవా సమితి వారు విద్యార్థునీలకు 'ట్రాన్స్‌ఫాం యువర్‌సెల్ఫ్, టు ట్రాన్స్‌ఫాం వరల్డ్' అనే అంశంపై వ్యాసరచన పోటిలను నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యసాయి సేవా సమితి డా॥ డి.యన్.వి.శ్యామల పర్యవేక్షణలో విద్యార్థినులకు వ్యక్తిత్వం, ప్రేమ, దయ, కరుణ వివిధ అంశాలను ప్రతిపాదిస్తూ 'ట్రాన్స్‌ఫాం యువర్‌సెల్ఫ్, టు ట్రాన్స్‌ఫాం వరల్డ్' అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. మనలో వుండే నిజమైన ఆత్మజ్ఞానాన్ని కనిపెట్టి నిబద్ధతగా వ్యవహరించటం ఎలా అనే అంశంపై జరిగింది. మార్పు మనతో మొదలై మన కుటుంబం, ఊరు, రాష్ట్రం, దేశం వైపు మార్పుకి కృషి చేయాలని ఈ వ్యాసరచన పోటీల ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకడు జి.సూర్య నారాయణ, మేనేజ్‌మెంట్ అధ్యాపకురాలు బి.మినాక్షి మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# రబీకి సమృద్ధిగా యూరియా



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రబీ సాగు అవసరాలకు సరిపడా యూరియా నిలువలు సమృద్ధిగా ఉన్నాయని కూటమి నాయకులు, వాడపల్లి ఆలయానికి కాబోయే చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్ లు అన్నారు. మంగళవారం ఆత్రేయపురం కట్టుంగ లొల్ల గ్రామాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు యూరియా లభ్యతపై గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించి రైతులకు ప్రభుత్వపరంగా భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని 17 గ్రామాల్లో రబి సాగుతో పాటు ఇతర వ్యవసాయ అవసరాలకు 60 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యంగా ఉందని అన్నారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అవసరాలకు సరిపడా యూరియా కొనుగోలు చేసుకుని వ్యవసాయ సాగు చేపట్టాలని వివరించారు. గ్రామసభలో మాజీ ఎంపీపీ పి.ఎస్. రాజు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**– కాకినాడ పోర్ట్ ప్రెసిడెంట్ డా.తన్మయి**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జేసిఐ కాకినాడ పోర్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ తన్మయి రామచంద్ర పిలుపునిచ్చారు. జెసిఐ వారోత్సవాలను మంగళవారం డాక్టర్ తన్మయి ఘనంగా ప్రారంభించారు. నేటి నుంచి 15వ తేదీ వరకు జెసిఐ వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జె.సి.ఐ ఫ్లాగ్‌ను జెసిఐ కాకినాడ పోర్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ తన్మయి రామచంద్ర ఎగురవేశారు. అనంతరం మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ నిర్వహించే అవగాహన ర్యాలీకి డాక్టర్ తన్మయి రామచంద్ర జండా ఊపి ప్రారంభించారు. యువతి యువకులు ప్లకార్డులు పట్టుకుని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డా.తన్మయి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకు ండా భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ సమాచారాన్ని టోలీ నెంబర్ 1972కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. జె.సి.ఐ. కాకినాడ పోర్టు ఆధ్వర్యంలో జె.సి.ఐ. వారోత్సవాలలో బాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో చెక్కా భద్రం, దాసరి రవితేజ, ఎస్.ఎన్.వి. గౌతమ్, జోన్ ప్రెసిడెంట్ ఎ.సంతోష్ కుమార్, రమేష్, ఎం.వి.ఆర్.మోహన్ కుమా ర్, జ్యోతి శ్రీధర్, అనిరుద్ సిష్టల, జె.సి.ఐ. మెంబర్లు పాల్గొన్నారు.

## బెట్టింగులతో అప్పుల పాలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆన్‌లైన్‌లో గేములు ఆడటం, బెట్టింగులు కాయడం వలన పలువురు యువకులు అప్పుల పాలవుతున్నారని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆన్లైన్లో రమ్మీ, క్రికెట్ తదితర గేములు ఆడటం వలన ఆకర్షణగా తొలితిగా కొంత లాభాలు రావడంతో అధిక మొత్తాన్ని వెచ్చించి నష్టపోయి అప్పుల పాలవుతారన్నారు. అవి తీర్చలేక కొంత మంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటారన్నారు. ఆన్‌లైన్‌లో రుణా లు కూడా సులభంగా లభించడంతో అప్పులు తీసుకుని తీర్చలేక ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. ఆన్లైన్లో గేములు ఆడటం, రుణాలు తీసుకోవడం తగదన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై నిఘా పెట్టాలని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు,కుమార్ పాల్గొన్నారు.

# పాడేరులో బాధ్యతలు స్వీకరించిన నూతన ఐటిడిఏ పిఓ





రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ఏ ఎస్ ఆర్ జిల్లా కేంద్రం పాడేరులో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఐటీడీఏ పీవో గా బాధ్యతలు నిర్వహించిన కట్టా సింహాచలం రిలీవ్ అయ్యారు. కాగా నూతన ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ సోమవారం పాడేరులో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన పిఓ స్మరణ్ రాజ్ అక్కడే ఐటీడీఏ పీవో బాధ్యతలు స్వీకరించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. కాగా ఢిల్లీలో జరగనున్న రెండు రోజులు కాన్ఫరెన్స్ కు నూతన పిఓ బయలుదేరి వెళ్లినట్టు సమాచారం. మరో రెండు రోజుల తర్వాత నూతన పిఓ రంపచోడవరం వస్తారని అధికారులు తెలిపారు. కాగా రంపచోడవరం ఐటీడీఏ నూతన పిఓగా 2022 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ప్రస్తుతం రంపచోడవరం ఐటీడీఏ పీవోగా పనిచేస్తున్న కట్టా సింహాచలం ను బదిలీ చేసినా, ప్రభుత్వం ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. తెలుగు వారైన స్మరణ్ రాజ్ తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లాకు చెందిన వారు కాగా, హైదరాబాద్ విద్యా నగర్‌లో ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించి, ఆ తర్వాత ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. స్మరణ రాజ్ తండ్రి రమేష్ కుమార్ హైదరాబాదులో న్యాయవాది వృత్తిలో ఉన్నారు. 2021 సంవత్సరంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 676వ ర్యాంక్‌తో 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు.

స్మరణ రాజ్ ఐఐటి చెన్నైలో కెమికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2016లో ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగం పొందినా, 2017 సంవత్సరంలో బ్రెయిన్ హేమరేజ్ ఆరోగ్య సమస్యలతో బాధపడి కోలుకున్న తర్వాత తల్లి నాగమణి సహాయంతో సివిల్స్ పరీక్షల్లో స్మరణ్ రాజ్ విజయం సాధించారు. తొలుత అనకాపల్లి అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత మార్కాపురం, నూజివీడు సబ్ కలెక్టర్‌గా పనిచేసి బదిలీ అయిన స్మరణ్ రాజ్ పోస్టింగ్ కోసం ఎదురు చూసిన తర్వాత రంపచోడవరం ఐటీడీఏ పీవోగా ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.

## 15 నుండి అక్టోబర్ 15 వరకు గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమం

– ఎడి టి.ఎన్.వి.ఎస్.రామస్వామి




పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పశు సంవర్ధక శాఖ ఏరియా ఆసుపత్రి పరిధిలో గల పెద్దాపురం, కిర్లంపూడి మండలాలలో ఈ నెల 15వ తేది నుండి అక్టోబర్ 15వ తేది వరకు గాలికుంటు వ్యాధి టీకాలు పశువులకు ఇంటి వద్దకు వచ్చి టీకాలు వేయడం జరుగుతు ందని, దీనికి సంబంధించి, పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు పెద్దాపురం వెట ర్నరి అసిస్టెంట్ డైరెక్టర్ టి.ఎన్.వి. ఎస్.రామ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రతీ టీమ్ గ్రామం లోకి వచ్చేముందు రైతులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని, గాలి కుంటు వ్యాధి సోకితే పశువుల యొక్క ఉత్పాదక సామర్ధ్యం తగ్గిపోతుందని, చూడు పశువులు చూడును వదిలివేసే అవకాశం ఉందని, తద్వారా, రైతును ఆర్థికంగా చలా నష్టపోవలసి వస్తుందని, టీకాలు వేయడం వలన ఈ వ్యాధిని అరికట్టవచ్చునని, కావున పాడి రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించవలసినదిగా ఏడి రామస్వామి తెలిపారు.

## యువతి మిస్సింగ్... కనబడుట లేదు



పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి గ్రామానికి చెందిన వనచర్ల రాంబాబు, లక్ష్మి దంపతుల కుమార్తె అయిన పెచెట్టి జోష్న, వయసు 19 సం.లు అను ఆమెకు ది.23.04.2025వ తేదీన వివాహం అయినట్లు. వినాయక చవితి పండుగకు తన పుట్టింటికి వచ్చి అప్పటి నుండి ఖండల్లి లో ఉంటునట్లు. ఫిర్యాది అయిన వనచర్ల లక్ష్మి ఆమె కుటుంబ సభ్యులు సెప్టెంబర్ 8 వ తేదీ సోమవారం ఉదయం కూలి పనికి వెళ్ళి వారి అమ్మాయిని ఇంటి వద్దనే ఉంచినట్లు అంతట తిరిగి 11.00 గంటలకు ఇంటికి వచ్చే టైం కి ఫిర్యాదు అమ్మాయి ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా ఆచూకీ తెలియనట్లు పిర్యాది అయిన వనచర్ల లక్ష్మి పిర్యాదు పై పెరవలి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పై ఆమె వివరములు తెలిసిన యెడల ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పెరవలి ఫోన్ 9440796642 కు తెలియజేయవలెను అని పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు




గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి :సూరంపాలెంలో గల ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఈ సి ఇ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సూర్యుడిని ఉపయోగించడం సెమీకండక్టర్ పదార్థాలతో అధునాతన ఫోటోవోల్టాయిక్ ఇంజనీరింగ్ విద్య మరియు పరిశోధన పై శిక్షణ తరగతులను నిర్వహించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా డా.జగత్పతి రాయ్ గురు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోల్లర్ సెల్ విత్ అడ్వాన్స్ సెమీకండక్టర్ మెటీరియల్‌తో డిజైన్ గురించి ప్రస్తుతమున్న శిక్షణ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతులు ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపకల్పన జరిగింది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు మరియు పరిశోధన నిపుణులు సోల్లర్ సెల్ విత్ అడ్వాన్స్ సెమీకండక్టర్ మెటీరియల్ తాజా పరిణామాలను అధ్యయనం చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం 6 రోజుల వరకు ఈ నెల 8వ నుంచి సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల 13వ తేదీ వరకు కొనసాగుతుందని డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సిలర్ డా. ఎం బి శ్రీనివాస్, ప్రో. -వైస్ ఛాన్సిలర్ (అకాడెమిక్) డా. ఎం రమాశ్రీ, ప్రో -వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్స్) డా. ఎ.రమేష్, రిజిస్ట్రార్ డా.జి సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కోఆర్డినేటర్ డా.ఐ వీర్రంజనేయులు, ఈ సి ఇ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డా.జి.శ్రీదేవి ,ఆదిత్య లెర్నింగ్ అకాడమీ నెంబర్ డా.పాదర్తి విజయ్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా దసరా ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

– ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా వేడుకలు
– దసరా వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



నిడదవోలు, మేజర్ న్యూస్ : ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా వేడుకలకు సంబంధించి నిడదవోలు మండలం తిమ్మరాజు పాలెం గ్రామంలోని కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో గోడ పత్రికను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. దసరా వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ వేగవంతం

-సెప్టెంబర్ 15లోగా పూర్తిచేస్తాం
-జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ పనులు వేగంగా సాగుతున్నాయనీ, సెప్టెంబర్ 9వ తేదీ మధ్యాహ్నం వరకు మొత్తం 5,59,348 స్మార్ట్ రైస్ కార్డులకు గాను 4,40,174 కార్డులు (78.69 శాతం) పంపిణీ చేయడం జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఇంకా జిల్లాలో 1,19,174 కార్డులు అందజేయ వలసి ఉందన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ లో 3,34,472 స్మార్ట్ కార్డులకు గాను 2,54,841 పంపిణీ కాగా ఇంక 79,631 కార్డులు పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా కొవ్వూరు డివిజన్ లో 2,24,876 స్మార్ట్ కార్డులలో 1,85,333 పంపిణీ కాగా, 39,543 కార్డులు పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు.

మండలాల వారీగా పంపిణీ ఇలా జరిగింది:
సీతానగరం – 23,806లో 20,718 (87.03%)
కొవ్వూరు – 33,005లో 28,361 (87.00%)
పెరవలి – 22,965లో 19,980 (86.99%)
చాగల్లు – 20,903లో 17,773 (85.93%)
నల్లజర్ల – 27,294లో 22,939 (85.03%)
కోరుకొండ – 26,766లో 22,605 (84.45%)
నిడదవోలు – 34,199లో 28,484 (83.29%)
అనపర్తి – 22,285లో 18,620 (83.55%)
బిక్కవోలు – 22,310లో 18,505 (82.94%)
గోకవరం – 22,400లో 18,560 (82.86%)
తాళ్లపూడి – 16,674లో 13,512 (81.04%)
ఉండ్రాజవరం – 23,877లో 18,692 (78.28%)
దేవరపల్లె – 25,165లో 19,514 (77.54%)
గోపాలపురం – 20,794లో 16,078 (77.32%)
కడియం – 28,667లో 22,262 (77.66%)
రాజానగరం –36,131లో 26,519 (73.40%)
రంగంపేట – 19,606లో 14,201 (72.43%)
రాజమహేంద్రవరం రూరల్ – 50,176లో 35,290 (70.33%)
రాజమహేంద్రవరం అర్బన్ – 82,325లో 57,561 (69.92%)

జిల్లాలో ప్రతి అర్హుడికి సెప్టెంబర్ 15వ తేదీలోగా స్మార్ట్ రైస్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నా మని తెలియ చేస్తూ, మండల , రేషన్ షాప్ డీలర్ వారిగా పనితీరునువ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ తెలిపారు.

## పిఎంఎవైలో 589 గృహాలు మంజూరు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం గృహ నిర్మాణ శాఖ సబ్ డివిజన్ పరిధిలో అర్బన్ ప్రాంతాలలో 589 గృహాలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు డిఇఇ బి.సువర్ణరాజు తెలిపారు. వీటిలో పెద్దాపురానికి 186, తునికి 131, ఏలేశ్వరానికి 272 గృహాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ 2.0లో యూనిట్ విలువ ప్రతి గృహానికి రూ.2.5 లక్షలు అని డిఇఇ తెలిపారు.

# ఈ నెల 15న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 15న ఉదయం 10 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, టెలిపెర్ఫార్మన్స్, హేక్సవేర్, ఆల్ట్రూఈస్ట్ కంపెనీలలో కస్టమర్ రిలేషన్‌షిప్, కస్టమర్ సపోర్ట్, వెబ్ చాట్ మరియు చాట్ ప్రాసెస్ పోస్టుల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నవి. 2020 నుండి 2025 ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. ఎంపికైన వారు సుమారు 18 నుండి 30 వేలు జీతముతో చెన్నై, హైదరాబాద్, బెంగుళూరులలో పనిచేయవలసి ఉంటుంది. రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్ నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. మంత్రి సుభాష్ ఆశయం, ఆదేశాలు మేరకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ సమక్షంలో జరిగే ఈ జాబ్‌మేళా మరిన్ని వివరములు కోసం 99489 19949, 95154 81671 నెంబర్‌లో సంప్రదించగలరు.

# ప్రయాణికులను లక్ష్యంగా చేసుకున్న మహిళా దొంగల ముఠా అరెస్ట్

**– రూ.2 లక్షల నగదు, భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం..**

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రయాణికులను ఆటోలు, బస్సుల్లో లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళా దొంగల ముఠాను అన్నవరం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2 లక్షల నగదుతో పాటు, 106.5 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు తెలిపారు. ఈ దొంగతనాలతో సంబంధం ఉన్న మరికొంతమంది నిందితులను కూడా త్వరలో పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

పోలీసుల కథనం ప్రకారం...గోకవరం గ్రామానికి చెందిన తొండ శాంతి అలియాస్ కాసమ్మ (35), మరియు ఆవుల భూలక్ష్మీ (38) అనే ఈ ఇద్దరు మహిళలు చాలా కాలంగా ఈ తరహా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా మహిళా ప్రయాణికుల దృష్టిని మరల్చి వారి బ్యాగులు, ఆభరణాలను తెలివిగా దొంగిలిస్తున్నారు. ఇటీవల కత్తిపూడిలో ఒక ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి రూ.2 లక్షలు దొంగిలించడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, గట్టి నిఘా పెట్టి ఈ ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి చోరీ



సొత్తుతో పాటు పాత కేసులకు సంబంధించిన మరికొన్ని బంగారు ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీహరి బాబు, క్రైమ్ సిబ్బంది పి.సి. రమణ (336), పి.సి. శ్రీనివాస్ (3627), మహిళా హోం గార్డ్ అన్నపూర్ణ, మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రయాణికులు తమ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై శ్రీహరి బాబు సూచించారు.

# ఏజెన్సీలో అక్రమ కట్టడాలు త్వరగా తొలగించాలి

**– జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ వినతి**




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు త్వరగా తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను రంపచోడవరంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం రంపచోడవరం విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందం కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కలెక్టర్ తో మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని, ప్రస్తుతం పలుచోట్ల తొలగించిన అక్రమ కట్టడాలకు విద్యుత్ మీటర్లు ఉండటం వలన తొలగించిన చోటే గుడారాలు వేసి వ్యాపారాలు చేస్తున్నారని వాటిని తొలగించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటివరకు నాన్ ట్రైబల్స్‌కు జారీ చేసిన విద్యుత్ మీటర్లను తొలగించాలని, కొత్తవి జారీ చేయొద్దని ఆయన కలెక్టర్ ను కోరారు. అనంతరం కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఏజెన్సీ చట్టాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పూర్తిగా ఐదో షెడ్యూల్ భూభాగమని, ఇక్కడ 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ చట్టాన్ని ఉల్లంఘించి మైదాన ప్రాంతాల నుండి నాన్ ట్రైబల్స్ విచ్చలవిడిగా ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చి స్థిర నివాసాలు, వ్యాపార సముదాయాలు కట్టుకొని అన్ని రకాల స్థానిక పత్రాలు పొంది ఆదివాసీ భూభాగాలను, ప్రభుత్వ భూములను కబ్జా చేయడమే కాకుండా ఆదివాసులకు దక్కాల్సిన అన్ని సంక్షేమ పథకాలు దోచుకుంటున్నారని, ఆదివాసీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన విమర్శించారు. ఏజెన్సీ భూభాగాన్ని పరిరక్షించడానికి బ్రిటిష్ పాలన 1917 ఏజెన్సీ ట్రాక్స్ చట్టం,111/1905 ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం ఆ తర్వాత ఏజెన్సీలోని భూ బదలాయింపు నిషేధిత చట్టాలు 1/1959 దాని యొక్క పూర్తి అమెండ్మెంట్ 1970 చట్టం వచ్చినప్పటికీ అవేవి అధికారులు అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. దీని మూలాన ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక ఆదివాసీ చట్టాలు ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అక్రమ కట్టడాలపై పూర్తి ఆధారాలతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం, ఎల్ టి ఆర్ కోర్టులో కేసులు వేస్తున్నప్పటికీ ఎస్ డి సి నిర్లక్ష్యం కారణంగా ఆధారాలు లేని నాన్ ట్రైబల్స్ తప్పుడు ఆధారాలు తెస్తున్నారని, లేకుంటే బినామీలను సృష్టిస్తూ కేసుల్ని వాయిదాలు వేయిస్తూ జడ్జిమెంట్ రాకుండా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. దీనిని నిరసిస్తూ త్వరలోనే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్ టి ఆర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా ఆదివాసులకు తెలియజేశారు. ఈ ముట్టడికి ఆదివాసులు అందరూ పార్టీల కతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని, త్వరలో తేదీని ప్రకటిస్తామన్నారు. ఏజెన్సీ చట్టాలకు లోబడి పని చేయని అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, కడబాల ఆదినారాయణ, కడబాల కాసులమ్మ, తీగల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డే నిర్వహణ




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అం %స్త్రజ%డ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాం వారి ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డే సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు మరియు పవర్ ఫజిల్ అనే కార్యక్రమాలు నిర్వహించారని కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు తెలియచేసారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ ఎనర్జి యెక్క ఉ పయోగాలను తెలుసుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ డా జి నరేష్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఇటువంటి క్రార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను కనబరస్తూ అధునిక పరిజ్ఞానాన్ని పెంపోదించుకోవలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె వి దుర్గాప్రసాద్,డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం వి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరక్టర్–అకడమిక్స్ డా కె సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరుపుల జన్మదిన వేడుకల్లో భాగంగా రోగులకు పళ్ళు, పాలు పంపిణీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు వరుపుల తమ్మయ్య బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కార్యకర్తలు అభిమానుల మధ్య తమ బాబు జన్మదిన వేడుకలు కొలహాలంగా జరిగాయి సందర్భంగా మంగళవారం ఉదయం ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం జనసేన అధ్యక్షులు జే అన్నవరం ఉపసర్పంచ్ కాలారీ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నాయకుడు వరుపుల తమ్మయ్య బాబు తమకు సేవా గుణం నేర్పించారని ఆయన స్ఫూర్తితోనే ముందు సాగుతున్నామన్నారు. పుట్టినరోజు వేడుకలకు కొవ్వొత్తులర్పి కేకులు కత్తిరించే సంప్రదాయానికి స్వస్తి పలికి పలువురుకి సేవ చేసే కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలారి సుబ్బారావు , తూర్పు లక్ష్మీపురం గ్రామ జనసేన అధ్యక్షులు వీరంరెడ్డి దొరబాబు, మర్రి వీడు జనసేన గ్రామ అధ్యక్షులు భవాని శంకర్,పంతం చక్రవర్తి, కట్టా పండు కోలా వీరబాబు, కునపురెడ్డి దుర్గ బాబు, నడి కట్ల వెంకన్న ,పులి రాజు, ఎం. శ్రీను, అఖిల్, పసలసూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో హల్లో వరల్డ్ ఐకానిక్ ప్రోగ్రామ్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో హల్లో వరల్డ్ ఐకానిక్ కంప్యూటర్ లాంగ్వేజ్ వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. కంప్యూటర్ సైంటిస్ట్ డెన్నిస్ రిచీ జన్మదినం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో "హల్లో వరల్డ్ ఐకానిక్" వర్క్ షాప్ జరిగింది. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ సి లాంగ్వేజ్ ద్వారా ప్రపంచ కంప్యూటర్ రంగానికి డెన్నిస్ రిచీ చేసిన సేవలు అపారమని గుర్తు చేశారు. విద్యార్థులు కోడింగ్ నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం, సమస్య పరిష్కార నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డెలాయిట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రవి సుందర్ ప్రస్తుత ఐటి ఉద్యోగ మార్కెట్ పరిస్థితులు గురించి వివరించారు. కేవలం డిగ్రీ కాదు, ప్రాక్టికల్ నాలెడ్జ్ మరియు కోడింగ్ నైపుణ్యం ఆధారంగానే కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేస్తాయని తెలిపారు. రిజ్యూమ్‌లో సర్టిఫికేషన్లు, ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్ అను భవం ఉండడం వల్ల ఇంటర్వ్యూలలో ప్రత్యేకత వస్తుందని సూచిం చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వీఎస్ఎన్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు